
కథ

# చేరని తీరాలు

రాచపూటి రమేష్




టేబిల్ మీద వరసగా పేర్చిన రిపోర్టులను మరోసారి చదివి, నిస్త్రాణగా కుర్చీలో వెనక్కివాలి, కళ్లజోడును తీసి టేబిల్ మీదుంచి తన ముందున్న పేషెంట్‌వైపు సాలోచనగా చూశాడు డాక్టర్ రావ్.

తీర్పు చెప్పబోయే జడ్జివంక ముద్దాయి దీనంగా చూసినట్లు చూస్తున్నాడు అరవైఏళ్ల రామనాథం డాక్టర్ రావ్ వంక, రామనాథం మొఖంలో టెన్షన్ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

డాక్టర్ రావ్ గొంతు సవరించుకొని, కుర్చీలో ముందుకు వంగి రహస్యం చెప్తున్నట్లు చెప్పాడు.

"మిష్టర్ రామనాథం! నా ముప్పై ఏళ్ల సర్వీసులో ఇటువంటి కేసును ఇంతవరకు చూడలేదు. మీ "ఇసిజి, బ్లడ్, యూరిన్, స్కేనింగ్" వగైరా రిపోర్టులన్నీ చదివాను. ఎక్కడా ఎలాంటి 'అబ్‌నార్మాలిటీ' నాకు కనిపించలేదు. 'అల్సర్, అసిడిటి' వంటి కంప్లైంట్లేమీ మీకు లేవు. మరి మీరు తీసుకున్న ఆహారం మీకు ఎందుకు ఒంట బట్టడంలేదో, మీ అజీర్తికి, అశాంతికి కారణమేందో నాకు బోధపడటంలేదు. ఇంతకుమునుపు నేనిచ్చిన మెడిసిన్స్ కూడా మీ బాధలను తగ్గించకలేపోయినాయి. ఎనీవే, కొన్ని అడ్వాన్స్‌డ్ టెస్టులు మీరు చెన్నైకు వెళ్లి ఏ 'సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్' లోనో చేయించుకుంటే బాగుంటుందనుకుంటాను."

రామనాథం అసహనంగా కదిలాడు. ఈ టెస్ట్‌లకే తడిసి మోపెడైంది. మరి ఐదు నక్షత్రాల హాస్పిటల్లో ఖర్చుకు ఏ చుక్కలు కనిపిస్తాయో? ఈ సమస్యలకు మరొక సొల్యూషన్ లేదా?

రామనాథం మొఖంలో ఆలోచనలను పసిగట్టినట్లు డాక్టర్ రావ్ ఏదో గుర్తొచ్చినట్లు హఠాత్తుగా అన్నాడు.

"బైదిబై రామనాథంగారు, మీరు ఎందుకైనా మంచిది, ఒకసారి మానసిక వైద్యుడిని కూడా కలిస్తే బాగుంటుందనుకుంటాను. 'సైకో సొమాటిక్' జబ్బులు కొన్ని వైద్య శాస్త్రానికి అంతుబట్టవు. మీరు బెటర్, ఒక క్లినికల్ సైక్రియాట్రిస్ట్‌తో వెంటనే అపాయింట్‌మెంట్ తీసుకోండి"

అనునయంగా చెప్పాడు డాక్టర్.

డాక్టర్ వద్ద శలవు తీసుకొని ఇంటిదారి పట్టాడు రామనాథం. రాష్ట్రప్రభుత్వంలో పెద్దఆఫీసర్‌గా రిటైరై రెండేళ్లు గడిచింది రామనాథానికి. హఠాత్తుగా ఆయనకు అజీర్తి, తిన్న తిండి వంటబట్టకపోవడం, లేని నీరసం కమ్ముకురావడం వంటి లక్షణాలు దాపురించాయి. పిడిరాయిలా తనవని తాను చేసుకుపోయే మనిషికి ఈ ఇబ్బందులు ప్రాణసంకటంగా వున్నాయి.

రామనాథంగారి సతీమణి ఉత్తమ ఇల్లాలు. కొడుకు, కూతురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లుగా స్టేట్స్‌లో వున్నారు. "ఆర్థికమైన, కుటుంబ వ్యవహారాల్లో" మరేటువంటి బాధలు లేని రామనాథంగారిపై ఈ అనారోగ్యం తీవ్రమైన ప్రభావాన్ని చూపింది.

000

దాదాపు ఏడెనిమిది సిట్టింగ్స్‌లో రామనాథంగారి నుండి చాలా వివరాలు రాబట్టారు నగరంలోని ప్రముఖ క్లినికల్ సైక్రియాట్రిస్ట్ రాజారాం, రామనాథంగారికి దురలవాట్లేమీ లేవు. ఉదయం, సాయంత్రం గంటసేపు నడవటం ఆయనకలవాటు, సినిమాలు, టి.వి. పెద్దగా చూడరు. రిటైరై స్వగ్రామం చేరుకున్నా ఆయనకు స్నేహితులెవ్వరూ పెద్దగా లేరు. ఆయనకున్న ఏకైక వ్యసనాలు "వార్తాపత్రికలు క్షుణ్ణంగా చదవటం, తనకు రావలసిన పెన్షన్, గ్రాట్యుటీ తదితర లెక్కలు నిక్కచ్చిగా చూసుకోవడం."

రోజుకొక గంట చొప్పున ఎనిమిది సిట్టింగ్స్‌లో రామనాథంగారితో సంభాషించిన తరువాత డాక్టర్ రాజారాంకి తన పేషెంట్ తాలుకు అనారోగ్యం గురించి ఏమీ బోధపడలేదు. రామనాథంగారి మెడికల్ రిపోర్ట్స్ అన్నీ నార్మల్‌గానే వున్నాయి. ఆయనకు దిగులూ, విచారాలతో వచ్చే స్ట్రెస్ అసలు లేదు. పెద్దగా సమస్యలేమి లేవాయనకు. అతని బాధలకు మూలకారణమేదో అంతుబట్టలేదు రాజారాంకి.

ఆరోజు రాజారాంగారు తన అపాయింట్‌మెంట్‌కోసం ఎప్పటిలాగానే వెయిట్ చేస్తున్నారు. ఇంతలో తన భార్యకు సుస్తీగా వున్నట్లు ఇంటినుండి ఫోన్ వచ్చింది. ఇంటికి వెళ్లడానికి, క్లినిక్ నుండి బయటకు నడిచాడు రాజారాం. తన స్కూటర్‌ను, కాంపౌండర్‌కిచ్చి ఏదో పనిమీద బైటకు పంపినట్టు గుర్తొచ్చింది రాజారాంకు. ఇంతలో రామనాథంగారు ఆటోల్లోంచి దిగారు. ఆయనను క్లినిక్‌లో వెయిట్ చేయమని ఆయనెక్కిన ఆటోలోనే తన ఇంటికి వెళ్లారు డాక్టర్ రాజారాం.

ఒక గంట తరువాత క్లినిక్‌కు తిరిగి వచ్చి న్యూస్‌పేపర్‌ను క్షుణ్ణంగా చదువుతున్న రామనాథాన్ని చూసి ఏదో రహస్యం బోధపడినట్లు చిరునవ్వు నవ్వాడు రాజారాం.

"మీ మిసెస్‌కు ఆరోగ్యం ఎలా వుంది డాక్టర్?"

"షి ఈజ్ ఆల్‌రైట్! ముందు మీరు నేనడిగే ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పండి" అన్నాడు రాజారాం తన ముందు విచారంగా కూర్చుని వున్న రామనాథంతో.

"మీరు రిటైరై ఎంత కాలమయ్యింది?"

"దాదాపు రెండేళ్లు"

"ఆ రెండేళ్లల్లో మీ ఆరోగ్యం మామూలుగానే వుందా?"

"ఔను, కేవలం రెండునెలల నుంచే నాకీ అనారోగ్యం!"

"బైదిబై మీరు సర్వీస్‌లో వున్నప్పుడు మీ ఫ్యామిలీ బడ్జెట్ ఎలా వుండేదీ? ఐ మీన్, మీ జీతానికి, ఇంటి ఖర్చులకు పొంతన కుదిరేదా? వెర్ యూ ఏబిల్ టు మేక్ బోత్ ఎండ్స్ మీట్?"

"అదేంటి డాక్టర్, ఏ జీతగాడికైనా ఆఖరివారం వచ్చే సరికి గడ్డుకాలం వచ్చినట్లే కదా, జీతం బొటాబొటిగా సరిపోయేది..." చెప్పుకుపోతున్న రామనాథం, డాక్టర్ రాజారాం తీక్షణంగా చూసిన చూపుకు తత్తరపడి ఆగిపోయాడు.

"రామనాథంగారు! మీరున్నది డాక్టర్ ముందు! మీ జబ్బు గురించి లోతుగా తెలుసుకోవాలంటే మీరు నిజం చెప్పడం ఈ విషయంలో చాలా అవసరం!" గొంతులోకి కాఠిన్యం తెచ్చుకొని చెప్పాడు డాక్టర్ రాజారాం.

రామనాథం బేలగా మారి కాలిబొటనవేలుతో నేలపై గీతలు గీస్తూ మౌనంగా వుండిపోయారు. రెండు క్షణాల్లు తరువాత గొంతులోకి శక్తినంతా కూడదీసుకుని మాట్లాడుతున్నట్లు చిన్నగా అన్నాడు.

"లేదు డాక్టర్, ఇందాక అబద్ధమాడాను! నిజానికి నా జీతమంతా నికరంగా సేవింగ్స్‌లోకే వెళ్లేది. నా ఇంటి ఖర్చులన్నీ, నాతో పనుండి, మా ఆఫీసుకు వచ్చే పార్టీలే భరించేవారు. 'ఇంటిఅద్దె, కరెంటు' వగైరా ఒక పార్టీ, ఇంటికి కావలసిన సామాన్లు, పాలు, కూరలు కొందరు పార్టీలు తెచ్చి ఇచ్చేవారు. ప్రజల్లో అన్ని వర్గాల వాళ్లు, అన్ని వృత్తులవారికీ నాతో పనుండటంతో, నాకు ఏ పనికీ జేబులోంచి డబ్బు తీయవలసిన అవసరం వుండేది కాదు. ఏదైనా వూరికి వెళ్లాలన్నా ప్రయాణపు ఖర్చులు, భోజనాలు, వెహికల్‌కి పెట్రోలు ఖర్చు పార్టీలే పెట్టుకొనేవి. నాఖర్చులకు పోను ఇంకా నాకు చాలా ఆదాయం మిగిలేది."

"మరి మీ ఇంట్లో పనిమనుషులు వగైరా?"

"ఆఫీసులో పనిచేయవలసిన అటెండర్లు ఇద్దరు పూర్తికాలం నా ఇంట్లోనే వుండి అన్ని పనులు చూసుకొనేవారు. మార్కెట్టు పని, బజారు పని, చిల్లర పనులన్నీ వాళ్లే చేసేవారు." దీనంగా అన్నారు రామనాథం.

మరికొంతసేపు సంభాషించిన తర్వాత రామనాథాన్ని రెండురోజుల తరువాత తనను కలుసుకొమ్మని చెప్పి పంపించివేశాడు రాజారాం.

రామనాథానికి తన సమస్య ఒక కొలిక్కి

## భయమెందుకు?

అంటుంది కొత్తనటి కిమ్‌శర్మ. 'మొహబ్బతే' చిత్రంలోని మూడు జంటల్లో ఓ జంటలోని హీరోయిన్‌గా బాలీవుడ్‌కొచ్చింది కిమ్. దేనికీ భయపడని తత్వం కిమ్‌ది. ఎలాంటి ఛాలెంజ్‌నైనా ఎదుర్కోవాలనుకుంటుంది. అందరికీ చెబుతుంది కూడా. తనకున్న పురుషమిత్రుల సంగతి దాచాలనుకోదు. ఆ మధ్య దక్షిణాఫ్రికా వెళ్లిన సందర్భంలో కిమ్ వెంట ఇతరనటీమణులు కూడా వున్నారు. తనను పలకరించిన ప్రతివారికీ తన బోయ్‌ఫ్రెండ్‌కు కూడా పరిచయం చేస్తూ వచ్చింది కిమ్. సాధారణంగా నటీమణులు ఇలాంటి పని చెయ్యరు. అదే కిమ్ ప్రత్యేకత! అలాగెందుకు చేస్తావని ఓ నటి అడిగితే, కిమ్ ఏమందో తెలుసా? "నా రొమాన్సు గురించి ప్రపంచంలో ఎవరేమనుకున్నా నాకేమీ పట్టదు. పైగా నాకెవరితోనైనా ప్రేమాయణం వుంటే నేను దాన్ని ఎంత మాత్రమూ దాచేందుకు ప్రయత్నించను. దాస్తే దాగేది కాదుగా ఇలాంటి వ్యవహారం?" అందిట! నిజంగానే ధైర్యం గల నటి కిమ్!

ఎస్.



## నాలుగు భాషల నటి

తమిళచిత్రం 'దేవదై'తో రంగప్రవేశం చేసిన కీర్తిరెడ్డి క్రమంగా బాలీవుడ్‌లో ప్రవేశించి అభిషేక్‌బచ్చన్‌తో 'తేరా జాదూ చల్‌గయా'లో నటించింది. అటుపైన ముగ్గురు హీరోలతో చేసిన 'ప్యార్ ఇష్క్ మొహబ్బత్'తో బాగా పేరు తెచ్చుకుంది. ఇప్పుడామె కన్నడదర్శకుడు ఉపేంద్ర దృష్టిలో పడి కన్నడచిత్రం 'సూపర్‌స్టార్' చేస్తోంది. ఇప్పుడు అనిల్‌కపూర్‌తో 'బధాయీ హో బధాయీ'లో చేస్తోంది.



భరతనాట్యకళాకారిణి అయిన కీర్తి మొదట్లో నాట్యం తప్ప మరేమీ చెయ్యకూడదనే అనుకుంది. 'ప్యార్ ఇష్క్ మొహబ్బత్'లో సునీల్‌శెట్టి, అర్జున్‌రాంపాల్, అఫ్తాబ్‌శివదాసానిలతో నటించాక కీర్తికి ఆత్మవిశ్వాసం ఏర్పడింది. 'ప్యార్ ఇష్క్ మొహబ్బత్'లో తను నటించిన సంగతులు తలుచుకుంటూ ఇలా అంటూంది కీర్తి-"అర్జున్ చాలా మంచివాడు. స్వీట్‌గా చిన్నపిల్లాడిలా వుంటాడు. నేనతనితో నటిస్తున్నప్పుడు ఏమీ కొత్తగా ఫీలవనీయకుండా చేశాడు. అతను చాలా బావుంటాడు" అంటూంది ఆనందంగా. ఇదేమిటి చెప్మా?

ఎన్.

వచ్చినట్లనిపించింది. తన ఆరోగ్యం కుదుటపడటానికి ఏమి చెయ్యాలన్నా సిద్ధంగా వున్నాడతను.

రెండుమూరోజుల తరువాత తనను కలుసుకున్న రామనాథాన్ని చిరునవ్వుతో ఆహ్వానించారు రాజారాం, తనదైన బాణీలో చెప్పసాగారు.

"రామనాథంగారూ! మీ కేసు కూలంకషంగా స్టడీ చేశాను. నిజానికి శారీరకంగా మీకే అనారోగ్యమూ లేదు. రిటైరైయేంత వరకూ మీరు ఆఫీసుకే అంకితమై పనిచేశారు. కానీ రిటైర్‌మెంట్ మీ ఉద్యోగానికే కానీ శరీరానికి కాదు. మీకు తగినంత మంది స్నేహితులుకానీ, హాబీలుకానీ లేక కాలక్షేపం చేయడానికి పనికొచ్చే లలితకళలుకానీ అలవాటు లేవు. అందుకే రిటైరవగానే మీరు మానసికంగా చాలా అధైర్యపడ్డారు. పైపెచ్చు సర్వీసులో వున్నంత కాలం మీ ఖర్చులన్నీ మీ ఆఫీసుకొచ్చే పార్టీలే భరించాయి, మీకు ఖర్చు విషయంలో ఏ చీకు చింతా లేదు. రిటైరైన తరువాత కొన్ని మాసాలు అమెరికాలోని మీ పిల్లలవద్ద గడిపారు. అక్కడా మీకు చెప్పుకోదగ్గ ఖర్చు లేదు. "స్వంత ఇల్లు కట్టుకోవడం, విదేశీ ప్రయాణాలు, తత్తిమ్మా ఖర్చులకు" మీరు ఆదా చేసిన సొమ్ము చాలా మట్టుకు ఖర్చయిపోయింది. క్రమంగా మీ పెన్షన్ సొమ్ముతోనే మీరు జీవనం సాగించాల్సి వచ్చింది. ఇతరత్రా మీకు ఏ ఆదాయమూ లేదు. అదే మీలోని ఆందోళనకు, అనారోగ్యానికి మూలకారణమైంది. నిక్కచ్చిగా చెప్పాలంటే పరుల సొమ్ము తిని హరాయించుకొనే అలవాటున్న మీరు, మీ ప్రతిఖర్చుకు జేబులోంచి ఖర్చు చేయడంతో మీరు తినే తిండి మీకు అరగడం లేదు. నేనీ విషయాన్ని మీరు ప్రయాణించిన ఆటోడ్రైవరు ద్వారా కనుగొన్నాను. మీరు సర్వీసులో వున్నప్పుడు అతను మీతో పనుండి మీ ఆఫీసుకు వచ్చేవాడు. అన్ని పనులకు అతని ఆటోను ఫ్రీగా వాడుకొనేవారు మీరు. మీరు రిటైరైనా, ఐదు రూపాయలు తక్కువ తీసుకుంటాడని, రెండు గంటలు వెయిట్ చేసి అతని ఆటోలోనే నా క్లినిక్‌కు వచ్చేవారు" చిరునవ్వుతో చెప్తున్నాడు డాక్టర్ రాజారాం.

రామనాథంగారి ముఖం వెలవెలబోయింది.

"ఐతే నా సమస్యలకు పరిష్కారమేమయ్యుంటుంది డాక్టర్? మీరు సూచించిన ఏ మార్గాన్నైనా నేను పాటించడానికి సిద్ధంగా వున్నాను" బింకంగా అన్నారు రామనాథం.

రాజారాం నవ్వుతూ చెప్పాడు, "ఐతే నేను చెప్పినట్లు చేయండి. మీ పైసలు ఖర్చవుతున్నందుకు బాధపడకండి. మీ అవసరాలకే గదా మీ పెన్షన్ డబ్బు ఖర్చుపెడుతున్నారు. మీ ఇంటి ఖర్చులు మీ జేబు నుంచే పెట్టుకోవటం ధర్మం. మన ఖర్చులన్నీ ఇతరుల మీద తోసెయ్యడం ఎల్లప్పుడూ సాధ్యపడదు అన్న నిజాన్ని మీరు గుర్తించగలగాలి. వీలైనంతవరకూ ఎదుటి మనిషికి సాయపడండి. ఏ సేవాసంస్థలోనో చేరి అనాథలకు వృద్ధులకు, ఏ ఆసరా లేనివారిని ఆదుకోండి. అది మీకు కొండంత తృప్తినీ, సంతోషాన్ని కలుగజేస్తుంది. ఎదుటివారి కన్నీరు తుడవటం ద్వారా మీ ఆనందం రెట్టింపౌతుంది.

మీ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సంగీతం, సాహిత్యం వంటి హాబీలు ఏర్పరుచుకోండి. మనస్సు ఉల్లాసంగా వుంటుంది. నౌకర్లు ఉండటంతో ఇంటి పనులు మీరు పట్టించుకోలేదు. తోటపని, ఇంటికి కిటికీలు, తలుపులు శుభ్రపరచడం. బూజులు దులపడం, టి.వి. ఫ్రిజ్ వంటివి క్లీన్ చేయటం వంటివి అలవాటు చేసుకోండి. తరచూ సంగీత సభలకు, పురాణా కాలక్షేపాలకు, ఆధ్యాత్మిక బోధలకు వెళ్లండి. కొత్త స్నేహితులను చేసుకోండి. మీ మనస్సుకు అంటిన చీకటి తెరలను తీసివేసి మానవత్వపు పరిమళాలతో శోభిల్లే కొత్త తెరలను వేయండి. అంతకు మించి మరే మందులు వాడనవసరం లేదు. యూ ఆర్ పర్‌ఫెక్ట్‌లీ ఆల్‌రైట్!"

డాక్టర్‌గారి మాటలు మంత్రముగ్ధుడిలా విన్న రామనాథం మనసు, 'బాధలన్నీ తొలిగిపోయిన దూదిపింజలా' అయింది. డాక్టర్‌గారి ఫీజు చెల్లించి, ధన్యవాదాలు చెప్పి, కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్నట్లు క్లినిక్‌లోంచి బయటకు నడిచాడు "రామనాథం ఉరఫ్ మారిన మనిషి."

■

